# హారతులు

## మధ్యాహ్న ఆరతి

(మధ్యాహ్నం గం॥ 12 లకు ధూప దీప నైవేద్యానంతరము
5 వత్తులతో ఆరతి యివ్వబడును)

1. ఘేవునియా పంచారతీ కరూ - బాబానీ్స ఆరతీ 1
సాయిసీ ఆరతీ - కరూ బాబానీ్స ఆరతీ
ఉఠాఉఠాహో బాన్ధవ ఓవాళూ హా రమాధవ
సాయి రమాధవ - ఓవాళూ హా రమాధవ 2
కరూనియా స్థిర మన - పాహు గంభీర హే ధ్యాన
సాయిచే హే ధ్యాన - - పాహు గంభీర హే ధ్యాన 3
కృష్ణనాథా దత్తసాయి - జడో చిత్త తుఝే పాయీ
దత్తా బాబా సాయీ - జడో చిత్త తుఝే పాయీ 4

భావము:

1. బాబా సాయీ, మీకు పంచ హారతి చేయుదుము.
2. బంధువులారా లేలెండు : సాయి మాథవునికి హారతి చేయుదుము.
3. స్థిర మనస్సుతో ధ్యానము సలుపుదుము.
4. ఓ కృష్ణానాథా, దత్తసాయీ! మా చిత్తములు ఎల్లప్పుడు నీ పాదారవిందములపై నిలుచునట్లు చేయుము.

2. ఆరతి సాయిబాబా - సౌఖ్యదాతార జీవా చరణరజాతలీ!

ద్యావాదాసా విసావా! భక్తాం విసావా ||ఆ||

జాళూనియా అనంగ। స్వస్వరూపీ రాహే దంగ!

ముముక్షు జనదావీ - నిజడోలా శ్రీరంగ ||డోళా-ఆ|| 1

జయా మనీ జైసా భావ! తయాతైసా అనుభవ!

దావిసి దయఘనా ఐసీ తురీఝి హి మావ ||తురీఝి-ఆ|| 2

తమచే నామా ధ్యాతా! హరే సంస్కృతి వ్యధా!

ఆగాధ తవ కరణీ ! మార్గ దావిసీ అనాధా ||దావి-ఆ|| 3

కలియుగీ అవతార! సగుణ బ్రహ్మచార!

అవతీర్ణ ఝూలసే! స్వామీ దత్తదిగంబర! ||ద-3|| 4

ఆతా దివసా గురువారీ। భక్త కరితీ వారీ!

ప్రభుపద పహావయా। భవభయ నివారీ ||భ-ఆ|| 5

మఝూనిజద్రవ్యఠేవ - తవ చరణరజ సేవా।

మాగణే హేచి ఆతా - తుహ్మా దేవాధిదేవా ||దే-ఆ|| 6

ఇచ్ఛిత దీనచాతక - నిర్మలతోయ నిజసూఖ

పాజవే మాధవాయ - సంభాళ ఆపూళిబాక |ఆపు-ఆ||

భావము:

1. సాయిబాబా, నీకు హారతి, జీవులకు సౌఖ్యదాతవు. నీ
పాదధూళిలో విశ్రమించనిమ్ము. కామమును దహించుము.

శ్రీరంగా, ముముక్షువులకు స్వస్వరూప దృష్టిని ప్రసాదించుము.

2. ఎవరి మనోభావమెట్టిదో వారి అనుభవమట్లే యుండును. ఓ దయాఘనా! వారి భావాన్ననుసరించి అనుభవమును ప్రసాదింతువు.
3. నీ నామ ధ్యానము సంసార వ్యథను హరించును. నీ కార్యముల గాథములు దిక్కులేన వారికి సన్మార్గమును చూపును.
4. నవు కలియుగ అవతారమవు సంచరించు సగుణ బరహ్మరూపుడవు. దిత్త దిగంబర స్వామివి.
5. ప్రతి గురువారము భక్తులు భవభయ నివారకములైన తమ ప్రభు పాదదర్శనార్థము వత్తురు.
6. దేవాధిదేవా, మా సర్వస్వము మీ చరణ రజస్సేవలో వినియోగమగునట్లు అనుగ్రహింపుము.
7. ఈ చాతకము (ఆత్మ) సుఖమనే నిర్మలతోయాన్నే కోరుతుంది. మమ్ము కాపాడి మా ఆర్తిని తీర్చుము.

3. జయదేవ జయదేవ దత్తా అవదూతా ఓ సాయీ అవధూతా
జోడుని కరతవచరణీ ఠేవితోమాధా - జయదేవ జయదేవ
అవతరసీ తూ యేతా ధర్మాన్ తే గ్లానీ
నాస్తికానాహి తూ లావిసి నిజభజనీ
దావిసి నానాలీలా అసంఖ్య రూపానీ
హరిసీ దీనాన్ చే తూ సంకల దినరజనీ ||జయ|| 1

యవన స్వరూపీ ఏక్యా దర్శన త్వా దిధలే
సంశయ నిరసునియా తద్ద్వయితా ఘాలవిలే
గోపీచందా మందా త్వాన్చీ ఉద్ధరిలే
మోమిన వంశీ జన్మని లోకా తారియలే ||జయ|| 2
భేద్ న తత్త్వీ హింధూయవనాన్ చా కాహీ
దావాయాసీ ఝూలా పునరపి నరదేహి
పాహసి ప్రేమానేన్‌తూ హిందూ యవనాహీ
దావిసి ఆత్మత్వానే వ్యాపక్ హా సాయీ ||జయ|| 3
దేవా సాయినాథా తత్పదనత హ్వావే
పరమాయామోపిత జనమోచన ఝుణి హ్వావే
త్వత్కృపయా సకలాన్ చే సంకట నిరసావే
దేశిల తరి దే త్వద్యశ కృష్ణానే గావే ||జయ|| 4

భావము:

1. దేవా! దత్తావధూతా! సాయి అవధూత! జయము జయము చేతులు జోడించి నీ పాదములపై శిరస్సునుంచెదను. జయం జయముదేవా! దర్మగ్లాని సంభవించినప్పుడు అవతరించెదవు. నాస్తికులు గూడ నీ భజనలతో తరింతురు. వివిధములు, అసంఖ్యాకములైన లీలలను ప్రసాదింతుము. ఆహోరాత్రములు దీనుల సంకటములను హరింప చేసెదవు.
2. నీవు యవన రూపమున దర్శనమిచ్చి మూఢులనుద్ధరించితివి మోమిన్ (భక్తుల) వంశంలో జన్మించి, ద్వైత భావమును వీడి, లోకులనుద్ధరించితివి.
3. నీకు హిందూ ముస్లిమ్ భేదము లేదు. మానవ రూపము ధరంచి రెండు మతముల వారి ప్రేమతో చూచితివి. నీవే సర్వ వ్యాపకమైన ఆత్మగా దర్శనమిచ్చితివి.
4. దేవా! నీ పాదములకు నమస్కారము. నీ మాయచే సమ్మోహితులైన వారిని ఉద్ధరింపుము. కృపతో సర్వ సంకటములను తొలగించుము. దేవా! నీ యశమును కీర్తించు శక్తినిమ్ము.

4. శిరీడీ మార్ఝే పండరిపుర - సాయిబాబా రమావర, 1

బాబా రమావర - సాయిబాఆ రమావర,

శుద్ధ భక్తి చంద్రబాగా - భావ పుండలీక జాగా,

పుండలీక జాగా - భావ పుండలీక జాగా 2

యాహో యాహో అవఘే జన - కర బాబాన్సీ వందన

సాయిాసీ వందన కరా - బాబాన్సీ వందన 3

గుణూహ్మణే బాబా సాయీ - ధావపావ మాఘే ఆయీ

పావ మార్ఝే ఆయీ - పావ మార్ఝే ఆయీ 4

భావము:

1. శిరిడి మాపు పండరిపురము, సాయిరమానాథుడు
2. శుద్ధ భక్తియే చంద్రభాగానది. పుండరీకుడు నా భావనామయరూపుడు.
3. రండు, రండు, సకల భక్తజనులారా! సాయినాథునకు వందనము చేయుడు.
4. ||సాయిబాబా పరుగున రమ్ము|| అని దాసగుణ ప్రార్థించుచున్నాడు.

(కర్పూరము వెలిగించవలెను)

5. ఘాలీన లోటాంగణ, వందీన చరణ,

డోల్యాని పాహీన రూప తుఝే,

ప్రమే ఆలింన, ఆనందే పూజిన్,

భావే ఓవాళిన హ్మణే నామా ॥

త్వమేవ మాతా చ పితా త్వమేవ

త్వమేవ బంధుశ్చ సఖాత్వమేవ ।

త్వమేవ విద్యా ద్రవిణం త్వమేవ

త్వమేవ సర్వం మమ దేవదేవ॥

కాయేన వాచా మనసేంద్రియైర్వా

బుద్ధ్యాత్మనా వా ప్రకృతి స్వభావత్ ।

కరోమి యద్యత్సకలం పరస్మై

నారాయణేతి సమర్పయామి ॥

అచ్యుతం కేశవం రామనారాయణ ం,

కృష్ణ దామోదరం వాసుదేవం హరిం

శ్రీధరం మాధవం గోపికా వల్లభం

జానకీ నాయకం రామచంద్రం భ జే ॥

భావము:

1. నీ పాదకమలములకు సాష్టాంగ నమస్కారము చేతుము.
   కనులార నీ రపమును చూతుము.  ఆనందముతో

పూజింతుము.  భక్తితో స్తుతింతుము అని
నామదేవుడనుచన్నాడు.

2. నీవే లల్లివి, తండ్రివి, బంధువవు, మిత్రుడవు, నీవే నాకు విద్య, ధనము, సర్వస్వము.
3. మనో వాక్కాయములతో, ఇంద్రియములతో, బుద్ధి, ఆత్మలతో ఏమేమి చేతునో అదంతయూ ॥నారాయణునకు॥ అని సమర్పించు చున్నాను.
4. ఈ నామములతో నిన్ను అర్చించు చున్నాను.

6. హరేరామ హరేరామ రారామ హరేహరే!
హరేకృష్ణ హరేకృష్ణ కృష్ణ కృష్ణ వారేహరే!
హరి ః ఓం గరు దేవదత్త !

7. హరిః ఓం యజ్ఞేన యజ్ఞమయంత దేవాస్తాని ధర్మాణి
ప్రథమాన్యాసన్ ! తేహనాకం మహిమానంస్సచంత
యత్రపూర్వే సాథ్యా స్సంతి దేవాః।
ఓమ్ రాజాధిరాజాయ ప్రసహ్యాసాహినే
నమోవయంవై శ్రవణాయ కుర్మహే
సమే కామాన్ కామ కామాయ మహ్యం!
కామేశ్వరో వైశ్రవణోదధాతు ।

కుబేరాయ వై(శ్రవణాయ మహారాజాయ నమః!
ఓం స్వస్తిసా(మ్రాజ్యం, భోజ్యం,
స్వారాజ్యం, వైరాజ్యం, పారమేష్ఠ్యం, రాజ్యం
మహారాజ్య మాధిపత్యమయం సమంతపర్యా ।
ఈశ్యా । స్సార్వభైమః స్సార్వాయుష ఆన్ ।
తాదాపదార్థాత్ పృధ్వివైసము(ద పర్యంతాయ
ఏకరాశ్శితి తద ప్యేష శ్లోకోz భిగితో మరుతః
పరివేష్ఠారో మరుతస్యావసన్ గృహే !
అవిక్షితస్య కామ(ప్రేర్ విశ్వేదేవాః సభాసద ఇతి ॥
శ్రీనారాయణ వాసుదేవాయ సచ్చిదానంద -
సద్గురు సాయినాథ్ మహారాజ్‌కీ జై !

8. అనంతా తులాతే కసేరే స్తవావే
అనంతా తులాతే కసరే నమావే
అనంతా ముఖాచా శిణే శేషగాతా
నమస్కార సాష్టాంగ శ్రీసాయినాథా ॥ 1
స్వరావే మనీ త్వత్పదా నిత్యభావే
ఉరావేపరీ భక్తి సారీ స్వభావే
తరావే జాగా తారునీ మాయతాతా ॥న॥ 2

వసే జో సదా దావయా సంతలీలా
దిసే ఆజ్ఞ లోకాపరీ జో జనాలా
పరీ అంతరీ జ్ఞాన కైవల్య దాతా ।।న।। 3
భరాలాధలా జన్మ హా మానవాచా
నరాసార్థకా సాధనీభూత సాచా
ధరూ సాయి ప్రేమాగళాయా అహంతా ।।న।। 4
ధరావే కరీ సాన అల్పజ్ఞ బాలా
కరావే అహ్మాధస్య చుంబో నిగాలా
ముఖీ ఘాల ప్రేమే ఖరా గ్రాస ఆతా ।।న।। 5
సురాదీక జ్యాంచ్యా పదా వందితాతి
శుకాదీక జాతే సమానత్వ దేతీ
ప్రయాగాది తీర్థే పదీ నమ్రహోతా ।।న।। 6
తుర్ఝూర్యు జ్యా పదా పాహతా గోపబాలీ
సదారంగలీ చిత్స్వరూపీ మిళాలీ
కరీ రాసక్రీడా సవే కృష్ణనాథా ।।న।। 7
తులా మాగతో మాగణే ఏక ధ్యావే
కరాజోడితో దీన అత్యంత భావే
భవీ మోహనీరాజ హా తారి ఆతా
నమస్కార సాష్టాంగ శ్రీసాయినాథా ।।న।। 8

భావము:

1. అనంతా! నిన్ను స్తుతించుట, నీకు నమస్కరించుట ఎట్లు? నిన్ను స్తుతించుటకు ఆదిశేషుని ముఖములే చాలలేదు. నీకు సాష్టాంగ నమస్కారము.
2. భక్తి భావము స్థిరముగ నుండని జగములో మాయా మోహములను దాటించి కాపాడుదువు.
3. నీ బిడ్డలను కనిపెట్టి యుందువు. లైకికులకు అజ్ఞానిలా కన్పించెదవు. కాని వాస్తవమునకు జ్ఞాన కైవల్యదాతవు.
4. సాధకులకు ఆలంబనముగ నరరూపమున అవతరించితివి. ఓ సాయీనాథా! అహంకారమును వీడి ప్రేమతో నీకు నమస్కరిస్తున్నాను.
5. మీ బిడ్డలమైన మమ్ము చేయిపట్టి నడిపించుము, బాలకులమైన మమ్ము ముద్దడి ధన్యుల జేయుము. ప్రేమ అను ముద్దలను మానోట నిడుము.
6. ఏ సాయినాథుని పాదపద్మములకు దేవతలు నమస్కరింతురో, శుకాదులు ఎవరిని తమ సాటివానిగా తలచెదరో, ప్రయాగాది తీర్థములు ఎవని పాదముల నాశ్రయించి యున్నవో, అట్టి నీకు నమస్కారము.
7. చిత్స్వరూపములైన ఎవని పాదములు గోపికలాశ్రయించి రాసక్రీడ సల్పిరో అట్టి నీకు నమస్కారము.

8. అత్యంత దీనముగ చేతులు జోడించి మమ్ము సంసార
సముద్రమును దాటించమని వేడుకొను చున్నాము.
ఓ సాయినాథా! నీకు నమస్కారము.

9. ఐసా యేయీబా । సాయి దిగంబరా ।
అక్షయరూప అవతారా । నర్వహి వ్యాపకతూ ।
శృతిసారా - అనసూయా z త్రికుమారా ।
మహరాజే ఈబా
కాశీస్నానజప, ప్రతిదవసీ । కొల్హాపుర భిక్షేసీ ।
నిర్మల నదితుంగా, జలప్రాసీ ।
నిద్రా మాహుర దేశీ । ॥ఐ॥ 1
ఝోళీ లొంబతసే - వామ కరీ - త్రిశూలఢమరు ధారీ ।
భక్తా వరద సుఖకారీ - దేశిల ముక్తిచారీ ॥ఐ॥ 2
పాయిపాదుకా జపమాలా। కమండలూ మృగచాలా ।
దారణకరిశీబా । నాగజట - ముగుట శోభోతో మాదా ॥ఐ॥ 3
తత్పర తుర్యూయ - జేధ్యానీ । అక్షయ త్యాంచే సదనీ
లక్ష్మి వాస కరీ । దినరజనీ రక్షిసి సంకట వారుని ॥ఐ॥ 4

యా పరి ధ్యాన తురేఝ - గురురాయా ॥

దృశ్యకరీ నయనాయు ।

పూర్ణానంద సుఖే ॥ హీ కాయా॥

లావిసి హరిగుణ గాయా

ఐసా యే ఈబా॥ సాయి దిగంబరా ...... మహారాజే ఈబా॥

భావము:

1. ఓ సాయి దిగంబరా, ఇటు రమ్ము, నీవు అక్షయుడవు. అవతారమవు సర్వవ్యాపివి. వేదసారమవు అనసూయాత్రుల కుమారుడవు. ఓ మహారాజా! ఇటు రమ్ము. ప్రతి దినము కాశీలో స్నానజపములు, కొల్హాపురమున భిక్ష, నిర్మలమైన తుంగభద్రానదిలో జలపానము, మహూర్‌గఢ్‌లో నిద్ర చేసెదవు. ఓ సాయీదిగంబరా, యిటు రమ్ము.
2. త్రిశూల ఢమరులను, జోలెను ధరించువాడవు. ఓ సాయి దిగంబరా, యిటు రమ్ము.
3. పాదముల పాదుకలు, చేతుల దండమాల, కమండలములు, వంటికి మృగచర్మము ధరించువాడవు. నాగజటలతో ప్రకాశించు వాడవు. ఓ సాయీ దిగంబరా! యిటు రమ్ము.
4. తత్పరతో నిన్ను ధ్యానించు వారికి అక్షయ సంపదల నిచ్చెదవు. ఆపదలను తొలగించి రక్షించెదవు. ఓ సాయీ దిగంబరా, యిటు రమ్ము.

5. ఓ స్వామీ! నీ రపమును నా కనుల యెదుట వుంచి నా
ధ్యానమును సదా నీపై నిలుపుము. హరిగుణ సంకీర్తనముతో,
పూర్ణానందముతో, నా ఈ తనువును నింపుము.

10. సదాత్స్వరూపం చిదానంద కందం
జగత్స ంభవ స్థాన సంహార హేతుమ్ ।
స్వభ క్తేచ్ఛయా మానుషం దర్శయంతం
నమామీశ్వరం సద్గురం సాయినాథమ్ ॥ 1

భవద్వాంత విధ్వంస మార్తాండ మీడ్యం
మనోవాగతీతం మునిర్ ధ్యాన గమ్యమ్ ।
జగద్వ్యాపకం నిర్మలం నిర్గుణం త్వాం, నమామి ॥ 2

భవాంభోధి మాగ్నార్థాతానం జానానాం
స్వపాదాశ్రితానాం స్వభక్తి ప్రియాణాం ।
సముద్దారణార్థం కలౌ సంభవంతం, నమామి ॥ 3

సదా నింబ వృక్ష్యస్య మూలాధివాసాత్
సుధా స్రావిణం తిక్తమప్య ప్రియంతమ్
తరుం కల్పవృక్షాధికం సాధయంతం, నమామి ॥ 4

సదాకల్పవృక్ష్యస్య తస్యాధి మూలే
భవద్భావ బుద్ధ్యా సపర్యాది సేవామ్ ।
నృణాంకుర్వతాం భుక్తిముక్తి ప్రదంతం, నమామి ॥ 5

అనేకాశృతా తర్క్యలీలా విలాసైః
సమావిష్కృతేశాన భాస్వత్రభావమ్ ।
అహంభావహీనం ప్రసన్నాత్మభావమ్, నమామి ॥ 6

సతాం విశ్రమారమమేవాభి రామం
సదాసజ్జనైస్సంస్తుతం సన్నమద్భిః ।
జనామోదదం భక్త భద్రప్రదంతం, నమామి॥ 7

అజన్మాద్యమేకం పరంబ్రహ్మ సాక్షాత్
స్వయం సంభవం రామమేవ తీర్ణమ్ ।
భవద్దర్శనాత్సంపునీతః ప్రభోZహం నమామి ॥ 8

శ్రీసాయీశ కృపానిధే ఖిలనృణాం సర్వార్థ సిద్ధిప్రద,
యుష్మత్పాదరజః ప్రభావమతులం ధాతాపి వక్తాZక్షమః
సద్భక్త్యాశ్శరణం కృతాంజలిపుట స్సంప్రాపితోZస్మి ప్రభో
శ్రీమత్సాయి పరేశ పాదకమలాన్నాన్యచ్ఛరణ్యం మమ ॥ 9

సాయిరూపధర రాఘవోత్తమం
భక్తకామ్య విబుధ ద్రుమం ప్రభుమ్
మాయయోపహత చిత్తశుద్ధయే
చింతయామ్యహర్నిశం ముధా ।। 10

శరత్సుధాంశు ప్రతిమ ప్రకాశం
కృపాతపత్రం తవసాయినాథ ।
త్వదీయ పాదాబ్జ సమాశ్రితానాం
స్వచ్ఛాయయా తాపమపాకరోతు ।। 11

ఉపాసనా దైవత సాయినాథ ।
స్తవైర్మయోపాసనినాస్తుత స్త్వమ్ ।
రమేన్మనోమే తవపాదయుగ్మే
భృంగో యదాబ్జే మకరందలుబ్ధః ।। 12

అనేకజన్మార్జిత పాప సంక్షయో
భవేద్భవత్పాద సరోజ దర్శనాత్ ।
క్షమస్వ సర్వానపరాధ పుంజకాన్
ప్రసీద సాయీశ సద్గురో దయానిధే ।। 13

శ్రీసాయినాథ చరణామృత పూర్ణచిత్తా
స్త్వత్పాద సేవనరతా స్సతతంచ భక్త్యా ।
సంసారా జన్యదురితౌఘు వినిర్గతాస్తే
కైవల్యధామ పరమం సమవాప్నువంతి ॥ 14

స్తోత్రమేతత్పఠేద్భక్త్యా యోనరస్తన్మనాస్సదా ।
సద్గురోస్సాయినాథస్య కృపాపాత్రం భవేద్ధృవం ॥ 15

భావము:

1. నచ్చిదానంద స్వరూపడవు. జగదుత్ప స్థితి సంహార హేతువవు. భక్తుల కోరికననుసరించి మానవ రూపమున కన్పించువాడవు. అట్టి ఈశ్వరుడు సద్గురువు అయిన శ్రీ సాయినాథునకు నమస్కరించు చున్నాను.
2. అజ్ఞానాంధకారమును నశింపజేయు సూర్యుడు, మనోవాక్కులకు అతీతుడు, మునులకు ధ్యానమున పొందదగినవాడు, జగద్వ్యాపకుడు, నిర్మలుడు, నిర్గుణుడు, ఈశ్వరుడు, సద్గురువు అయిన శ్రీసాయినాథునకు నమస్కరించు చున్నాను.

3. అజ్ఞాన సాగరములో మునుగుతున్న జనులను, తన పాదాలను భక్తి ప్రీతులతో ఆశ్రయించిన వారిని ఉద్ధరించుటకు కలిలో అవతరిచిన ఈశ్వరునకు నమస్కరించు చున్నాను.

4. సదా చేదు రసమును ప్రవించు వేపచెట్టు మూలమున వసించి, దానిని కల్పవృక్షము కంటే అధికమైన ఆనినిగా చేసిన ఈశ్వరునకు నమస్కరించు చున్నాను.

5. ఎల్లప్పుడు అట్టి కల్పవృక్ష మూలమున (లేక సృష్టి మూలమున) నిలచి, స్వమాయచేత నరరూపము దాల్చి, సపర్యాది సేవలను చేయు నరులకు భక్తి ముక్తులను ప్రసాదించు ఈశ్వరునకు నమస్కరించు చున్నాను.

6. ఎక్కడా విననట్టి, తర్కించ వీలుకానట్టి లీలావిలాసములతో అవతరించి ప్రభావమున భాసించిననూ అహంభావ రహితుడై, కేవల ఆత్మభావమున ప్రసన్నుడుగా నుండు ఈశ్వరునకు నమస్కరించు చున్నాను.

7. మహాత్ములకు విశ్రాంతి స్థానమై, సజ్జనుల స్తుతి నమస్కారములందు కొనుచు, జనులకు సంతోషమును కూర్చుచు, భక్తులకు అభయము నిచ్చుచున్న ఈశ్వరునకు నమస్కరించు చున్నాను.

8. జన్మాదులు లేనివాడు, అదిక్వీయుడు, రామునివలె తన ఇచ్ఛతోనే అవతరించిన సాక్షాత్ పరబ్రహ్మమగు మీ దర్శనము చేతనే పవిత్రుడనైతిని ప్రభూ! అట్టి ఈశ్వరుడగు సాయినాథునికి నమస్కరించు చున్నాను.

9. శ్రీ సాయీశా! కృపానిధీ! సర్వజనులకు చతుర్విథ పురుషార్థములను ప్రాప్తింపజేయుము. నీ పాదధూళి యొక్క ప్రభావమును సృష్టికర్త గూడ వర్ణించలేడు. నేను సద్భక్తితో నమస్కరించి శరణు పొందితిని ప్రభూ! నాకు శ్రీసాయి యనే పరమేశుని పదకమలములు దప్పవేరు శరణులేదు.

10. శ్రీ సాయిరూపమున ధరించిన శ్రీరాముని, భక్తుల కోరికలను తీర్చుటలో కల్పవృక్షమైన వానిని, మాయాకలిత చిత్తమును శుద్ధి పెంపొందిచు కొనుటకు అహర్నిశలు సంతోషముతో ధ్యానించెదను.

11. శరత్ చంద్రుని వంటి ప్రకాశము గల ఓ సాయినాథా! మీ పాదముల నాశ్రయించిన వారికి కృపతో ఆత్మానందము అను గొడుగు పట్టి, సర్వవిధములైన పాపములను నివారించుము.

12. ఓ ఉపాసనా దైవమా! సాయినాథా! ఉపాసనినైన (లేక ఉపాసకుడ నైనా) నాచే మీరు స్తుతింపబడితిరి. మకరందము నందు ప్రీతిగల తుమ్మెద కమలము నందు నల్చినట్లు, నా మనస్సు సదా మీ పాదద్వయమందు రమించు గాక.

13. ఓ సాయిశా, గురూ దయానిధీ! మీ పాదకమల దర్శనము చేత అనేక జన్మముల నుండి ఆర్జింపబడిన పాపములు క్షయమగు నట్లు కరుణింతురు గాక.

14. ఓ సాయినాథా! సతతము భక్తితో మిమ్ము సేవించి మీ చరణామృతము చేత పవిత్రమైన చిత్తము గలవారు సంసార మందుద్భవించిన పాపముల నుండి విడివడి పరమ కైవల్య స్థితిని పొందెదరు.

15. ఏ నరులు సదా భక్తితో యీ స్తోత్రమును పఠింతురో వారి మనస్సు నిశ్చయముగ సద్గురు సాయినాథుని కృపకు పాత్రమగును.

11. కరచరణకృతం వాక్కాయజం కర్మజంవా
శ్రవణ నయనజం వా మానసం వాzపరాధమ్ !
విహితమవిహితం వా సర్వమేతత్ క్షమస్వ
జయజయ కరుణాబ్ధే శ్రీప్రభో సాయినాథ ॥
శ్రీ సచ్చిదానంద సద్గురు సాయినాద్ మహారాజ్‌కీ జై !

భావము:

1. జ్ఞానేంద్రియ కర్మేంద్రియ మనోవాక్కులతో తెలిసియు తెలియకయు, నాచే చేయబడిన సర్వ అపరాధములనూ క్షమించ వలసినది కరుణా సముద్రుడవైన నీవే ఓ సాయినాథ ప్రభో! నీకు జయము జయము.

(మధ్యాహ్న హారితి కార్యక్రమము సమాప్తము)

ఓం శ్రీసాయినాధాయ నమః

ఓం శాంతిః శాంతిః శాంతిః

ఓం తత్సత్